విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

102771

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ డిశంబరు ౩ వ తేది ౧౯౩౬ గురువారము అర్ధ సం॥ చందా రూ

సంపుటము ౧౧ ౼ తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. ౼ సంచిక ౯౹

శా॥ శ ౧౮౫౮ = శ్రీధాతసం॥ కార్తీక బ॥ ౧౯ గురువారము = ఫ॥ దై ౧౩౪౬ ఫ

[illegible]

పురుషుల్లో స్వార్థం ఇంకా వదలలేదా?

వ్యాసకర్త్రి) శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు

...స్వతంత్రంగా ప్రవర్తించారు భారతదేశంలో వే దకాలంనాటి బ్రహ్మవాదినులైన [illegible] గార్గి, మైత్రేయి, [illegible] పురుషులతో సమానంగా [illegible] స్త్రీల [illegible] పురుషులకే స్వార్థ కలదు

ప్రాచీనకాలంలో స్త్రీలెవ్వరూ యుద్ధం చెయ్యలేదని, పురుషులే చేసేవారని వ్రాశారు అయితే వారికేమంటారు? [illegible] రాణి మొదలైనవారు యుద్ధములు చేసి [illegible] చరిత్రలు చెప్పుతున్నవి। ప్రాచీనకాలంలో [illegible] ఇప్పుడు [illegible] స్త్రీలను సైన్యములందు చేర్చుకొని వారికి [illegible] ప్రకటించినది కనుక స్త్రీలు యుద్ధము చేయలేదను వాదము నిరాధారమైనది

స్త్రీలు కష్టపడగలరు—

దర్జీదుల ఉదా

[illegible]

మీరు చెయ్యలేదు. పోనీ, పురుషులవిషయం తీసుకుందాం [illegible] "స్త్రీ [illegible] పట్టుకపోతూవచ్చారు" అని వ్రాశారు [illegible] పురుషులను [illegible] వానికేమంటారు?

"[illegible] స్వేచ్ఛ [illegible] స్త్రీలేమి ప్రయత్నములు చేయుచున్నా"రని అడుగుచున్నారు స్త్రీపురుషుల యందు విద్యావ్యాప్తి [illegible] వచ్చునని [illegible] ప్రచారము చేయుచున్నారు?

మీసాలవాదము

స్త్రీలు మీసములు పెంచలేకపోవుటచేత ఉద్యోగములు చేయలేరని మీరు చెప్పినారు [illegible]

[illegible]

భిక్షాపోషణవాదము

"స్త్రీలు పిల్లలను పాలివ్వగలరేగాని [illegible]

[illegible]

...విద్యావంతులైన పాశ్చాత్యదేశాలలో ఇలా గ్రంథాలు కొన్ని ఉన్నాయి. ఆంధ్రసాహిత్యానికి ఇంకా [illegible] ఇలాటికొన్ని పద్యాలు వ్రాశారు

"[illegible]"

బుజ్జగింపులు

"పురుషులు చేయు [illegible] స్త్రీలుకూడ చేయ్యవలెనా?" [illegible]

[illegible]

అందం వాదం

స్త్రీలను అందం [illegible]

[illegible]

రుములకూ ఉన్నవి "సుందరాంగా," "మోహాంగా" మొదలైనవి

పురుష దౌర్జన్యం

ఇక చివరకు స్త్రీలకు స్వాతంత్ర్యం తగినా, తగకపోయినను అవర్ణం అభిలషణీయం అనర్థదాయకంఅని మీఉద్దేశం కల్లడిచేశారు అన్నిటికన్నా ఇది మరీబాగుంది! తగినా తగకపోయినా, అభిలషణీయం, అనడంలో తరతరాలనుంచీ పురుషసంఘములో పాతుకుపోయిన దౌర్జన్యంవిస్పష్టమౌతున్నది

స్త్రీలలో మంచిగుణములుంటే పురుషులు లాల్గించి, నెత్తిమీద పెట్టుకుంటారని వ్రాశారు సుగుణవతులూ సుందరాంగులూఅయిన భార్యలని ఏవగించుకొనేవారు మన నగరంలోనే అసంఖ్యాకులు

దాంపత్యం క్షీరశర్కరన్యాయంగా ఉండవలెనని వివరించారు అనగా చక్కెరరూపు చెడి పాలలోకలిసిపోయినట్లు, స్త్రీలుగూడ తమవ్యక్తిత్వాన్ని చంపుగాని భర్తలో లీనమైపోవాలన్నమాట కాని ప్రస్తుతపురుషులు ...దాం పత్యములు సింహమృగన్యాయముగా ఉన్నవి

ఇక చివర కొక్కమాటచెప్పి ముగించుతాను శతాబ్దములనుంచి శత సహస్ర సాంఘిక నిర్బంధములు కల్పించి ఇళ్లలోనే ఉంచుతూ వచ్చినందువల్ల వారిలోఉండె సహజశక్తులు కొన్ని నశించిపోయినవి వారికిగూడ సర్వవిధముల పురుషులతో సమానహక్కులు ఇచ్చేయెడల అప్పుడు వారు తమగొప్పతనాన్ని చూపించుకోగలుగుతారు అంతేకాని యిదివరకు యుద్ధములుచెయ్యలేదనీ, గొప్పపనులు చెయ్యలేదనీ అన్నందువల్ల లాభములేదు ఇంకొకసారి కట్టిగాచెప్తున్నాను ఇప్పుడు స్త్రీసంఘాన్ని పైకిలేపుకొనవలసినది కేవలమూ స్త్రీలకొరకేగాదు పురుషులఅభివృద్ధికొరకుగూడాను ఏమంటే స్త్రీని ఎంతనీచంగాచూస్తుంటే, అంతనీచత్వమూ ఆమెసంతానానికి స్త్రీలకు పురుషులకుగూడ సంక్రమించుతూఉన్నది అందుకనే ఈదౌర్భాగ్యభారతదేశంలో సృష్టిప్రారంభంనుంచీకూడా, ఏజాతి తమమీదికి దండెత్తివచ్చినా లొంగిపోవడమేకాని జయించడమెప్పుడూలేదు కనుక ఇప్పటికైనా స్త్రీసమానత్వ తగినపనులతో మాటలతోమాత్రమేగాక చేతలతోగూడచేసి, వారికి సర్వహక్కులను సమర్పించినట్లైతే భారతదేశానికి విముక్తికలుగుతుంది. అంతేగాని ఇంకా వారికి ప్రతికూలప్రచారంచేసి, కొందరుపాశ్చాత్యులవలె వికటాట్టహాసాలుచేసి అశ్లీలమైన అసభ్యపు అసందర్భప్రలాపములు, ఆడాడ్డిగావ్రాయుటమాని స్త్రీలసంగతి అలుచి హృద్యాభావంగల ఏవైనసూచనలు చేస్తారనేకోరుకుంటూ ముగించుతాను.

గోలకొండ గ్రంథాలయం

నానారాజ్య విఖ్యాతజనచరిత్ర

[గ్రంథకర్త శ్రీరామ వీరబ్రహ్మకవి, మచిలీపట్టణము వెల ౬ రూ]

ఈగ్రంథమున జయపురము, కాళహస్తి సూజవీడు, మునగాల మొదలుగాగల సంస్థానములయు, వానిజమీదారులయు చరిత్రలు వర్ణింపబడినవి ఇంతియేకాక పలువురాంధ్రుల జీవితములను వ్రాయబడిఉన్నవి సంస్థానములచరిత్రలును, వ్యక్తులజీవితకథలును మనభాషలో తక్కువగాఉన్నవి అట్టికొరతను తీర్చుటయందు గ్రంథకర్త చేసినకృషి ప్రశంసనీయము ఈగ్రంథమును రచించుటలో అవసరమగువిషయములను స్వీకరించుటకై వారు చాలశ్రమపడినట్లు విశదమగుచున్నది భాషసలక్షణమై సులభమైన శైలిలో ఉన్నది

రచనాపద్ధతినిగురించియూ, వారు ఏరికొనిన వ్యక్తులనుగురించియు అభిప్రాయభేదమునకు ఎ తయో అవకాశమున్నది పుస్తకమంతయు అతిశయోక్తులతో నిండిఉన్నది విషయగౌరవమునుపట్టి ప్రాముఖ్యమును ఈయలేదు సంస్థానముయొక్క, లేక వ్యక్తియొక్క, నిజమగు ప్రాముఖ్యమునకును, అందులకై ప్రత్యేకింపబడిన పుటలసంఖ్యకును సామ్యముదృష్టియందుంచబడలేదు భాగవత్తయే ప్రధానముగా కలిగిన ఈపుస్తకమున చారిత్రకదృష్టి కంటు పడదు

ఈపుస్తకమున పార్సీపదముల ఉచ్చారణము తప్పుగాపడినది తహవార్ ఓజలాదత్ కు తహవాజలాదత్ మహబత్ అస్సార్ కు మొహబ్బత్ సార్ జద్దాదుల్ ఎక్కానుకు జద్దతుల్ ఖ్యాన్ అని వ్రాయబడెను

"మేకాబసవన్నగారు కాకతీయాంధ్ర సామ్రాజ్యసేనాని" అతడు ౧౪౭౫ త రువాత కొల్లపల్లిదుర్గమును నిర్మించెను విసిరాజ్యకాలము స్థానిక చరిత్రలందు ౧౪౭౫ ప్రాంతమని చెప్పబడినది ఇతడు కళికాలకొనుని (౧౮౬౩–౧౯౧౨) వల్లవదమున కొమ్మనని ఇందుమతి పరిణయములో నున్నది వీనిని సమన్వయము చేయుటెట్లు?

పుట ౫౯లో "శోభనాద్రి అప్పారావుగారు ధనార్జనాకముల గానపోవుటచే రాజ్యారంభ కాలమున ౧౦౮ లక్షల యాజాయమున గలిగిన యుద్దిగుడుకొరకులక్షల ఋణముపడపాలైరి" దీనిభావమేమి?

పుట ౧౧లో "మొగలాయి స్వతంత్రులైన నస్తుస్థానండి" కత్తుబ్షాచక్రవర్తి గాని, మొగలాయిగాని కొడు

పుట ౨౨౫లో పాల్వంచ సంస్థానము గురించి "సాతువకొరకనికిడ సంస్థానము గుడువలెట్టబడెను మల్లూరు రామానుజవరము రెండుగ్రామములు మాడులక్షల రూప్యములను" సంస్థానము కుదురపెట్టిరి రామానుజ మొదలియారునకు, మల్లూరు రామానుజవరము పట్టీలను (రెండుగ్రామములుమాత్రమేకాదు) ఇచ్చిరి

పుట ౨౦౫లో "సివిల్ క్రిమినల్ అధికారములుగల జమీందారు ఉత్తరసర్కారులందు వీరొక్కరే (శ్రీరాజా పార్థసారథి అప్పారావుగారు) యేయున్నారు" శ్రీరాజాగారికి పాల్వంచసంస్థానమున మాత్రమే తమయుద్యోగులద్వారమున ఈయధికారములను వినియోగించు హక్కుకలదు ఉత్తరసర్కారుల జమీందారీకి వీనితోమేమాత్రమును సంబంధములేదు

ఎన్నియో ముఖ్యసంస్థానములను, ఎందరో ప్రముఖవ్యక్తులను గ్రంథకర్తగారు వదలివేసిరి సమష్టిదృష్టిని, ఈ పుస్తకము "Who is who" గ్రంథమునిపించుకొనుటకు తగియున్నది

పేనమూచింపబడిన అభిప్రాయములు గ్రంథకర్తకు అదరము కొరగ్రహించురని ఆశమ్మకము సమగ్రమగు "ఆంధ్రరాజన్య, విఖ్యాత

టాటాచరిత్రము

[గ్రంథకర్త కొమాండూరు శ్యాగోపాచార్యులు ఎం ఏ ,బి.ఎల్ , కోకనాడ, ఇలపదిలవారు]

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి "మహాపురుషుల జీవితములు"లో పారిశ్రామిక నాయకుల జీవితములను కొన్నిటిని వ్రాసియున్నారు. కాని పారిశ్రామిక నాయకులలో ఎవరినిగురించియు ప్రత్యేకముగ వ్రాయబడిన పుస్తకము తెలుగున ఇదివరకులేకుండెను. అట్టికొరత కొంతవరకు "టాటా చరిత్రము" వలన తీరినది ఇది సులభమై సరసమగు శైలిలో వ్రాయబడినది

జమ్షెడ్జీనుస్సర్వాన్జీటాటా హిందూదేశపు ఆధునిక శిఖామణులలో ప్రథముడు హిందూదేశము వ్యాపారాభివృద్ధికి తగిఉన్నదనియు పారిశ్రామికములకు ఇక్కడ అనుకూలవాతావరణము లేదనియు తెల్పువారు ఇదివరలో పెక్కురుండిరి ఇప్పుడును కొందరుండవచ్చును అట్టివారు ఈటాటామహాశయుని జీవితచరిత్ర చదువవలయును ఇతనిజీవితమునుండి నేర్చుకొనవలసిన సద్విషయములు ఎన్నియో ఉన్నవి

కేవలలాభమునుమాత్రమే అతడెన్నడును దృష్టియందు ఉంచుకొనలేదు దేశాభివృద్ధికరమగు పరిశ్రమలకొరకే అతడు పాటుపడెను

ఎంప్రెసు స్వదేశీ, అడ్వాన్సు మొదలగు మిల్లులనుఅతడు మొదటస్థాపించెను "పనివాండ్రకై చక్కనిగృహములను, విశాలమగు పేటలను నిర్మించెను, పాలీనా జమాలుతులను లాభములలో వాటానుగూడ ఇచ్చుచుండెను ప్రావిడెంటుఫండు పద్ధతి నేర్పరచెను వారికై ఉచిత గ్రంథాలయములు, పఠనాలయములు నడిపెను"

1893లో జపానుకు స్వయముగవెళ్లి పట్టుపరిశ్రమను సాకల్యముగపరిశీలించి ఇండియాలో అతడు అపరిశ్రమను లేవనెత్తెను అనేకములగు కట్టడములు, సామాన్యఆదాయము కలవారి అందుబాటులోఉండు నివాసగృహములు టాటాచే కట్టింపబడెను సుప్రసిద్ధమగు తాజ్ మహాల్ హోటలు టాటాగారు కట్టించినదే ఇంగ్లండు నకు పోదలచు విద్యార్థుల సహాయముకొరకు టాటా కొన్నిలక్షల రూపాయలతోవిధిని ఏర్పరచెను

తనఆదాయములో అధికభాగమును అతడు దానధర్మాదులకు సద్వినియోగము చేసెను

ఆధునికశాస్త్ర పరిశోధనలయందును, పరిశ్రమలయందును హైందవులకు అభిరుచిని కలిగించుటకును, వారికిశ్రమశిక్షణమును ఒసగుటకును ఒక విజ్ఞానాలయమును స్థాపింపవలయునని ఆతనికి దృఢసంకల్పము ఉండెను దానికై అతడు ౩౦ లక్షలరూపాయలను ప్రత్యేకించెను అతనిజీవితకాలములో అపనిపూర్తి కాకపోయినను, అతని మరణానంతరము గొప్పవిజ్ఞానాలయము (The Indian Institute of Science) అతనిపేరున వెలసినది ఇదిఒకటియే అతనిపేరును చిరస్థాయిగా చేయుటకుచాలి ఉన్నది

సుప్రసిద్ధమగు జెమ్షెడ్పూరు ఉక్కుపరిశ్రమశాల, విద్యుచ్ఛక్తికేంద్రములు వీనికి అతడె బుజునాదినిచేసెను

టాటాగారు అసాధారణపురుషుడు అతనివ్యక్తిత్వము, ప్రవర్తనముగురించి గ్రంథకర్తగారు వ్రాసినకొన్ని వాక్యములను ఉదాహరించుచున్నాను "ధనికుడైనను, ఆయనయెన్నడును వ్యసనములకై ద్రవ్యమును దుర్వినియోగముచేయుటలేదు మద్యపానము, స్త్రీలోలత, జూదము, పందెములు ఆటపాటలు, ఆడంబరవేషములు ఆయనకెప్పుడునులేవు ఆయన నిగర్వి, వినమ్రుడుగానుండెను .కార్యదీక్ష ఆయనసుగుణము . వ్యాపారదక్షత ఆయనలోమూర్తీభవించినది పరిచర్యలోను ఆయనవంటివాడే జనచరిత్రలోను వ్రాయింపబడలేదనవచ్చును, ఇట్టిగుణములను ఆదర్శనీయముగా ఉంచుకొనతగును.

(ఇ కి రా)

మనముచే సుదమ్ము ... ను కుటంత్రము, బ్రహ్మోపదేశములేన్నో."

పరిశీలకుడైనను గ్రంథకర్తగారి యూరోపియను క్రైస్తవమత ప్రచారకుల దండయాత్రల (పుటలు ౪౨–౪౪)ను క్రీస్తు పరిశ్రమలేనట్లుగా ఆంగ్లవరకు అతలంబించిన పద్ధతులను (పుటలు ౧౭, ౫౨, ౫౩ ౫౪, ౫౫ వర్ణించియున్నారు

ఈచిన్నపుస్తకమున కొన్నికప్పులుదొరలినవి

౪౮౩ పుటనోటులో "కురాను మహమ్మదు బోధనలతెల్పు, ఆమతపు మూలగ్రంథము." కురాను మహమ్మదుప్రవక్త వాక్యముకాదు, దైవవాక్యమని ముసల్మానుల విశ్వాసము,

అపుట ౬౨లో దమసుకస మారుగ పేర్కొన్నారు వియు, చెరాకరుకుటుల చెమరాపుదాదియు వ్రాసిన బాగుండును,

పుట౫౪లో "వైద్యశాస్త్రము, సాంకేతికము తత్వశాస్త్రము, ఈశాఖలనేర్పుట్లు, అందు పరిశోధన లారంభించిరి"

ఈవిషయము సత్యదూరము

పుట౧౩లో "బ్రాహ్మణ్యగారితయావతో వచ్చిన దొరకల్ల సాధారణముగా మనప్రభుత్వశాఖ కుండినచ్చిన యూరపియనులు" ఇదియూ సత్యము కాదు

పుట ౧౦౩లో కలకత్తా విశ్వవిద్యాలయమునకు అనుబంధమగు శాస్త్ర కళాశాలలు Indian Association for the advance—ment of sceience నకును భేదము గమనింపబడలేదు

(ఇ కి రా)

శ్రీ శివభక్త విజయము

రచయిత శ్రీ నందికేశ్వరచరణులు వెల తెలుపబడలేదు.

దొరకుచోటు –పంచాక్షరీప్రెస్ సుదర్శన్ బొట్ల మహారాజగంజ, హైద్రాబాదునుండి తెప్పించుకొనవచ్చును

ఈగ్రంథమునందు శివభక్తులుగా పెంచబడిన శివగణములయొక్కయు బ్రహ్మ విష్ణువుల యొక్కయు దేవవ్యాసుల, అర్జునుడు అశ్వత్థామ దక్షప్రజాపతి, దధీచి ఉపమన్యు మార్కండేయుడు సానందుడు, శ్వేత అగస్త్యుడు, శివశర్మ ఉపోదాసు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మున్నగువారి ఆఖ్యాయికలు ప్రథమభాగమునందును రెండవభాగమున బసవేశ్వరచరిత్ర, ఒక్లమరాజు, మైదైవరామయ్య మడివాలు మాచయ్య, నగలాంబారి, కొండ్రసత్త, చిక్క మాచయ్య పిద్దరామయ్య ఉడుమూరి కన్నప్ప, ఘంటాలయ్య ఈయూరులింగ పెద్దయ్య, ప్రగాడ బ్రహ్మయ్య, విశ్వంతుడు, సిరియాలుడు విన్నప్ప, హాలాయుధుడు, మున్నగువారి కథలను సరళమైన తెలుగుభాషలో వ్రాయబడినవి శివభక్తులకిదియెంతయు సుపకరించును

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల రు	౧౼౦
ఇతరులకు	" "	౧౼౮

ప్రభుత్వమువారుచేయు కఱవు బాధా నివారణ యత్నములు

ప్రభుత్వ ప్రకటనశాఖవారిట్లు తెల్పుచున్నారు.—

౨౦ సెప్టెంబరు ౧౯౩౬-నాడు వెడలిన కమ్యూనిక్కు-సంబంధముగనే ఈక్రింది మరొక కమ్యూనిక్కు- ప్రజలకు తెలియుటకై ప్రకటింపబడుచున్నది —

సెప్టెంబరు మాసాంతములోను అక్టోబరు మాసారంభములోను తృప్తికరముగు వర్షము కురియుటచే మొత్తముపై మేలని తెలియుచున్నది. గోదావరి నదీప్రాంతమునగల ఔరంగాబాదు జిల్లాలో కొన్నిభాగములందు మాత్రము కొద్దిగామాత్రమే వర్షించినది. ఈవర్షముచే వాడిపోవుచున్న పైరులు కొంతవరకు మేలుకొనగలిగినవి. ఇదియుమగాక కర్షకులు సాధారణముగా రబ్బీపైరువేయు మొత్తము ప్రదేశముకంటె ఎక్కువభాగములో పైరువేయుటకు వీలైనది. మొత్తముపై రబ్బీపంట మొలకలు తృప్తికరముగ నున్నవని చెప్పవచ్చును. సెప్టెంబరు నెలలో వంతియు స్థానికోద్యోగులు పరిశీలించుటచే ఔరంగాబాదు, బీడు, ఉస్మానాబాదు గుల్బర్గా మరియు రాయచూరుజిల్లాలలోని ౧౧౭౮ గ్రామములలో ఖరీఫుపంటలుపూర్తిగా వేయబడనైనను వేయబడలేదనియు, ఒకవేళ ఎక్కడైనను వేయబడినను మొత్తముపై నాల్గవవంతుకూడా లేవు. ప్రేండా, పాటోదా తాలూకాలును మరియు ఔరంగాబాదుజిల్లాలో పటణ గంగాపూరు మరియు బీజాపూరు తాలూకాలోని గోదావ ప్రాంతపు గ్రామములలోను చాలావరకు పెద్దలేవు. స్థానికోద్యోగుల మహాసభఒకటి సమావేశమైనప్పుడు "కరవుసంఘము"నకు చాలావిన్నపములు వచ్చుటయు, వాటి కనుకూలముగ ప్రభుత్వమువారు ఆజ్ఞాపించుటయు "కరవుసంఘము"లో ౧౯౩౬-౩౭౦౦౦లు మొత్తముపై మిశ్రిము మేతమొదలగువాటికి వ్యయపరచుటకు అనుమతించుటయు జరిగినది. తర్వాతఅనగా దీపావళికిముందు ఉపయోగకరమైన వర్షము మొత్తముపై మూడు,నాలుగు అంగుళముల వరకు కురియుటచే ఒకవిధమైన గొప్పమార్పుకలుగుటయేగాక కఱవు సూచనలుగల ప్రదేశములలో కఱవువెలకొలగలదను భయముతప్పినది. పైకారణములచే వ్యవసాయకులు గొప్ప చింతతోనుండగలసిన భయముగల అవకాశము లేకపోయినను చాలావరకు ఖరీఫుపంటలు లేకపోవుటచే మేత (చొప్ప) లభించనందున రబ్బీపంటలకోతవరకు ఒక రెండున్నర నెలలకాలము చాలాకష్టపడవలసి యున్నది. ఇందుచే అక్టోబరుమాసములో రైతు సహాకారమునకుగాను ఏర్పరుపబడిన విధానములో ముఖ్యమైనవి —

[అ] బీడుజిల్లా అష్టితాలూకాలోగల రూటీగ్రామములో సీటిసారుదల సౌకర్యమునకై నౌకప్రాజెక్టు కాల్వలకు లక్ష్యముతో ప్రారంభింపబడినది. యానీరు ౪౩౦౦ ఎకరములకు అందుబాటులోనుండును. ప్రతిసంవత్సరము సుమారు ౧-౨౦౦ వందలపశువులకు అనుకూలములకై మేతదొరకగలదు.

[ఆ] కాలీవాండ్రు తమస్వస్థానములకు సమీపములోనే జీవనోపాధికలిగించుకొనుటకుగాను ఔరంగాబాదు, బీడుమరియు ఉస్మానాబాదు, జిల్లాలలోచాల చోట్లలోను గుల్బర్గామరియురాయచూరు జిల్లాలలో కొంతవరకును పరీక్షార్థము కొన్నిపనులుకల్పింపబడినవి, లేక కల్పింపబడుచున్నవి.

[ఇ] భాల్కి, ప్రేండా మరియు గంగాపూరు తాలూకాలను కలుపుబాటలపై చాలసంతేవలు కల్గించుటకు అనుమతివ్వబడినది.

[ఈ] ముఖ్యమగు మామూలుకోడ్డులవలనగాక బాల్కీనుండి బీదార్కు పోవునది, ఫర్దాపూరు నుండి లేగాముకుపోవునది వరిగాబుభూరిసావరు గాముకుపోవునది ఇట్లుమొత్తము ౧౧౧౦ మైళ్లకు పైగా దీనికినిర్మాణశాఖవారి సాధారణనిధినుండి అనుమతించ డియున్నది. ఈరోడ్లు ఇప్పుడు బాధితులకు సహాయమవసరమగు సంతకాలము నిర్మింపబడుచుండగలదు. ౧౯౩౨ కఱవు నివారణార్థమై ప్రారంభింపబడిన గుల్బర్గాజిల్లాలోని హాంగడీదేవాపూరుబాట మరియు రాయచూరుజిల్లాలోని యవ్వగడ్డ సింధనూర్ రోడ్డు ఇప్పుడుపూర్తిచేయబడును. కూలివాండ్రు కేరేస్థలములలో సంపాదించుకూలితోపాటు ఇచటనుయివ్వబడుచుండును. ఎటులను అధమపక్షముల జీవనమున కవసరమగుదానికంటె తక్కువకుండదు. ఈ మొత్తము కార్యములకుగాను ఒకరిఒప్పదమున ఏర్పాటుచేసి ప్రతిరోజు హాజరుతీసికొనబడుచుండును.

[ఉ] కోవెలకొనంతకేంత లభించనందున హింగోలడివిజన్ నుండియే పదిలక్షలపౌండ్ల గడ్డి బీడుజిల్లాలోకి తెప్పించబడుచున్నది. హింగోలినుండి గడ్డికట్టలు కట్టబడి రైలుద్వారా జాల్నాకుంపబడును. అక్కడినుంచి సర్కారి మోటారులలో రోడ్డుమీద సర్కారిబస్సులలో తేబడును. ఈగ్రామ హిటోదఅష్టితాలూకాలలోనిడిపోలకు ౦౦ మైళ్ళదూరముపుండును. ఇట్టిగడ్డితరుముగా కర్షకులకు తఖావిగ్వైన ౧౫ మాసాయాలకు వేయిపౌండుల లెక్కచొప్పున ఇవ్వబడును. ఇందులో సర్కారువారికి నష్టముకలిగినఎడల తొమ్మిదిలోనుండి పూర్తి చేయగలరు. ఇంతకంటె ఎక్కువఅవసరమయినట్టైన నిజామాబాదు ఆదిలాబాదుజిల్లాలనుండికూడా తెప్పించబడును. కాని యిప్పుడు అట్టిఅవసరములేదు.

[ఊ] ఒకయిస్కీము పూర్తిచేయబడియుండెను. గడ్డమువరియక యుండినయెడల ఆదిలాబాదులోకి తేబడియుండెడిది. దీనివలన ఔరంగాబాదు బీడుజిల్లాలలో కరవుకాలాంతరము వరకై నిలవయుంచబడిన ౧౫ వేలపశువులు పంపబడును. ఆటుతరువాత వేసవికాలములో అవసరమున్నట్లైన ఇదిపర్భిని నాందేడుజిల్లాల కంచెలలోనికి తోలించబడును. ఇట్టివాట్లలో వరాయపన్నుగూడా మాఫుచేయనైనది.

[ఋ] ఆవాసమైన్లకొని గ్రామములవారు శాగాయుఅభాపుల క్రింద రెండురొకరిముల భూమిపన్ను చెల్లించుటనుండి విముక్తులుగావింపబడినారు, కాని ఒకపరతుగలదు. ఆభావుల క్రింద పశువులమేతకొరకువచ్చు దానినిచేసి గ్రామావసరములకు వినియోగించవలెను. ఈసౌకర్యమున చాలమెచ్చుకొనబడినది. ఏలనన నష్టముకల్గిన ప్రాంతాలలో శాగాయుతిపంట ఎక్కువగవేయబడెను.

[ౠ] తోటబావుల పునరుద్ధరణకొరకును, పూడికతీయుంచుటకును, తోట మరియు ద్రాక్షను మరియుఫిడైనవిత్తనములను కొనుటకును ౨౫ వేలుతఖావిరూపమున అనుమతించఁడినది. కేవలమాధ్యయమునిమిత్తమే మరి ౨౫వేలు అనుమతించనున్నారు.

[ఌ] ౧౭ ఉంవేలకు పైగా ప్రత్యేకము మేతకొరకు తఖావీ సమకూర్చనైనది.

[ౡ] మంచినీళ్ళకొరకు పాతబావుల పునరుద్ధరణకును క్రొత్తబావుల త్రవ్వించుటకున్ను ప్రత్యేకశ్రద్ధ తీసికొనబడుచున్నది. కఱవుసహాయనిధినుండి ౨౫౦౦ వేలు మరియు లోకల్బోర్డుండి ౧౫౦౦ ౨౫వేలకూడా బావుల నిమిత్తమైయున్నది. లోకల్బోర్డు ద్రవ్యమునుండిగాక ముకుమరియు మంచినీటివసతులకుగాను కలవిశ్యయపరుపబడును.

[ఎ] పేదపిందులకంటె కొద్ది పరివారకులు ఉదిత జనోపయోగార్థముగాను స్థానికోద్యోగులు కొంతద్రవ్యము సమకూర్చి ఔరంగాబాదు, బీడు మరియు ఉస్మానాబాదులో ధర్మ సంస్థలుఏర్పడి తమవిద్యుక్తధర్మమును నెరవేర్చుచున్నారు. దీపావళిసమయపు వర్షము కురియకపోయిన హైదరాబాదులోకూడా కొన్ని సంస్థలు స్థాపింపవలసివచ్చెడిది.

[ఏ] పునాసపైరులు వరలఆశాలకంటె తక్కువగా పలించినస్థలములలో రవీ పైరు కోతలవరకు సర్కారుపన్ను ఆపియుంచబడును. రబ్బీ పైరులుకూడా సుక్షేమముగా లేకుండిన రాబోవుపత్సరము వరకు ఆపియుంచబడుటకు ఆజ్ఞాపించబడును.

పైఅంశములు కఱవుబోర్డునుండి అక్టోబరు నెలలోనే అనుమతించబడెను. తర్వాత ఉస్మానాబాదుజిల్లాలోగల ప్రేండా తాలూకా కాలీవాండ్రకు జీవనోపాధిక్రింద యిరుప్రాజెక్టు పరిపమానమైన సాకరుప్రాజెక్టును సాధ్యమైనంతత్వరలో ఆరంభించుటకు అజ్ఞాపించబడెను. తాత్కాలిక చీఫుఇంజనీరుగారు పరిశీలించుచున్నారు. ౧౦ రోజులలోగానే నిర్మాణమారంభింపబడు నమ్మకముగలదు.

కొత్తవ ప్రజలు నిశ్చింతగా నుండవచ్చును. వర్షములు కొద్దిగావర్షించినస్థలములవారి సహాయార్థమైకూడ తగుఏర్పాట్లు చేయబడును. ఇదియుమగాక దీపావళి సమయమున వర్షించిన బ్రహ్మాండమైనవర్షమువలన విశాలరబ్బీపంటమంచిపైరులు ఫలించునమ్మకము తోచుచున్నది.

శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయము

(యాదగిరి గుట్ట)

క్రొత్త సౌకర్యములు

శ్రీలక్ష్మీనృసింహస్వామి వారిదేవాలయము నిజాంస్టేటురైల్వే పెద్దలైనుపైనున్న రాయగిరిస్టేషనుకు రమారమి ౩-౬ మైళ్ళదూరమునున్నది. శ్రీస్వామివారిదేవాలయము గుట్టపైయున్నది. పైకివెళ్లుటకు రాతిమెట్లుయేర్పఱుపబడినవి. అరగంటలో గట్టుపైకియెక్కవచ్చును. గుట్టక్రిందను గుట్టపైనను ధర్మదాతలు మంచిసత్రములను కట్టించియున్నారు. నూతనముగా నిర్మింపబడినవి. వంటపత్రములలోగదులు, వసారాలు, స్నానమాచరించుటకుగాని వంటసామానులను శుభ్రపరచునిమిత్తమేగాని, మోరీలుకూడా కట్టబడినవి. అయితే సత్రములలోయెదుట వసారాలోతప్ప తక్కినవాటిలో పాయిఖానురాళ్లుపర్పలేదు. అకార్యమునగదులలో వట్టినేలయేయున్నది. నీటిగురించికై స్వామివారిదేవాలయమునకు చేరినగుండముప్రక్కనున్న బావినుండి నీరుపైకియింజనుసహాయమువల్లపంపుచేయుచుందురు. అయితేనీరుఅన్ని కొళాయిలలో ప్రొద్దున ఒకగంటన్నర మాత్రమువచ్చుచుండును. సత్రములలో నున్నవారందఱు అకాలములోనే వారివారిసత్రములకు సమీపమునఉన్న కొళాయిలలోనుండి నీరుతీసుకొనవలెను. లేనియెడల దేవాలయకచ్చేరివద్దనున్న రాత్రింబవళ్ళువచ్చునుగాన అచ్చటతీసుకొనవచ్చును. ఇదియాత్రికులకు కష్టము గాన గుట్టపైనున్న అన్ని నల్లాలనుగూడా దినమంతయు తెరచిపెట్టకున్నను ప్రొద్దున ౨ గంటలు సాయంత్రము ౨ గంటలు తెరచియుంచిన, యాత్రికులు చాలాసహాయము పొందుదురు. ఈవిషయమై దేవాలయాధికారులు యోచించి తగుయేర్పాటు చేయవలెను.

ఇక దేవాలయమున జరుగుపూజలు, అర్చనలు, అభిషేకము మొదలగువానిగురించి చెప్పదగినదేమన దేవాలయాధికారులేర్పఱిచినప్రకారము ప్రతిరోజుమామూలుపర్యాయములు పూజజరుపబడును. దేవునిసేవ దాదాపు ప్రతిరోజు జరుగును. పూజారిగారలు యథేష్టముగాంటిలో టులేక తనపనులను నెరవేర్చుచుండుట చూచిన, చాలాసంతసమగును. కార్యనిర్వాహయంతయు దేవాలయము యొక్క బాగుగా నున్నదని చెప్పుటకు లేశమైనను సందియము లేదు. ఎవరికి, నియమించినపనులను వారువారు నెరవేర్చుచుందురు.

స్వామివారినివాహము, యింకొకకొంత రాత్రిజరుగుటట అప్పుడు అచ్చట వారము రోజులవరకు ఉత్సవము జరుగునట ఉత్సవము చూచుటకు ప్రతిసంవత్సరము వేలకొలదియాత్రికులు వచ్చుచున్నట్లు తెలియుచున్నది. వృద్ధులకు గుటపైకెక్కుటకు కష్టమవిశలని దేవాలయముకమిటీవారు మంచిరోడ్డును, చాలాడబ్బువ్యయముచేసి, నిర్మించుచున్నారు. కమిటీమెంబర్లలోనొకరు చాలాశ్రద్ధవహించుకొని, రోడ్డును సాధ్యమైనంతత్వరలో తయారుచేయ ప్రయత్నము సలుపుచున్నారు.

దేవాలయమువారిచే చందాలవసూలుచేయు ప్రయత్నములు సలుపుచున్నారు. ఈ రోడ్డునకుధనికులు సాహుకార్లు, మరితర్లవారికి తోచినచందాలనుపంపెదరని తలచెదను. రోడ్డునిర్మాణమునకై యిప్పటికి ౨ వేలరూప్యములు వ్యయమైనవి, యింకను ౨-౩ వేలరూప్యముల వ్యయమగునని తెలియుచున్నది. చందాలు రోడ్డునిమిత్తమై వసూలుచేయుదురని తెలియుచున్నది.

ఇవివివరములను నేను స్వామివారిదర్శనార్థము ౨౨ నవంబరు ౧౯౩౬- తారీఖున వెళ్లినపుడు స్వయముగ చూచి నిజస్థితిగ్రహించి కొంత తెలిసికొని పత్రికాముఖమున తెలుగజేయుచున్నాను. నాకు అచ్చటసర్వసహాయములనొసంగినందులకు కృతజ్ఞుడనైన దేవాలయకమిటీవారికి వందనములర్పించుచున్నాను.

సికింద్రాబాదు దక్కన్ ౨౭ నవంబరు ౧౯౩౬ } ఎం. సత్యనారాయణ వి. ఏ. ఎల్. ఎల్. బి., హైకోర్టువకీలు

(౧౨వ పేజీ తరువాయి)

చిమాదిని ఒక్కొక్క… లాకాలో ఒకటే భాషసామాన్య జనభాష యుండుమగనుక చిక్కులేదనియు సూచించిరి

ప్రాథమికపాఠశాలల … ప్రభుత్వము వారి విద్యాశాఖ సంబంధమగు శాసనములో ౧౧౮వ నిబంధనలో "విద్యను ఆయా ప్రాంతీయుల మాతృభాషలో బోధించవలెను ఈ… తో ఉర్దు గానితేక ఆ ప్రాంతీపు ఇతర భాష … జనులసంఖ్య ఇందుకు చాలినంతయుండుచో రెండుభాషలలోకూడ విద్య నేర్పించుటకు రెండేసితరగతులను పెట్టించవలెను' అని స్పష్టముగనున్నది ఈ నిబంధన అక్కడకూడ సరిగా అమలుజరుగుటలేదట్లు కొందరు చెప్పుచున్నను, ఆది ప్రభుత్వవిధానముచే సంప్రాప్తమైనది కాదుగనుక ఆట్టినిబంధనోల్లంఘనము ఎక్కడెక్కడ జరుగుచున్నదో ప్రభుత్వమువారికి తెలిపినయెడలవారలు న్యాయమొసగగలరని ౧౯౩౫ సం॥పు హైదరాబాదు ఉపాధ్యాయమహాసభలో తమఉపన్యాసమందు విద్యాశాఖామంత్రియగు నవాబ్ మెహిదియార్ జంగ్ బహదరుగారు స్పష్టపరచినందువలనను, అట్టి నిబంధనోల్లంఘన విషయములను ప్రభుత్వమునకు తెలుపవచ్చును విద్యాశాఖనిబంధనలలో ౧౨౨వ నిబంధన "అన్ని మాధ్యమికపాఠశాలలందును ఉన్నతపాఠశాలలందును ఆ ప్రాంతము… ప్రాథమికపాఠశాలలలో ఏభాషలో విద్యనేర్పుచున్నారో అదే భాషలో విద్యనేర్పవలెను" అనియున్నది దీనికివ్యతిరేకముగా మాధ్యమికపాఠశాలలందును ఉన్నతపాఠశాలలందును ఉండు ప్రాథమికతరగతులలో ౩వ తరగతినుండి ఉర్దూద్వారా విద్యనేర్పబడుచున్నదని కొందరనుచున్నారు అట్లు ఏబళ్లలో జరుగుచున్నదో విద్యాశాఖాధికారులకు తెల్పి న్యాయము పొందవలెనని అధ్యక్షులవారు సూచించిరి

తర్వాత విశ్వవిద్యాలయపుదశలో ఇంగ్లీషుద్వారా విద్యబోధించవలెనను అభిప్రాయము …ట్లుసమర్థించిరి "విశ్వవిద్యాలయవిద్య అసామాన్యమేధావులకే ఉద్దేశించబడినది అట్టివారు ప్రపంచమునకు కళలలోను శాస్త్రములలోను విజ్ఞానమును సంపాదించుటకు కుతూహలముగలవారలై యుందురు …రలు మూలగ్రంథములనే చదువగోరుదురు …మూలు వారలకు తృప్తినీయవు ఈ రోజులలో క్రొత్త సిద్ధాంతములు కనుగొనబడుచు ఇంతలో ఖండించబడుచు మరి ఇతర క్రొత్త సిద్ధాంతములు వచ్చుచున్నవి ఈవిషయములను గూర్చిన గ్రంథములన్నింటిని తర్జుమాచేసి విద్యార్థుల కందజేయుట సాధ్యముకాదు … విషయములను గూర్చి గ్రంథసముదాయము ఇంగ్లీషులో ఉన్నంత ఉర్దులో లేదు సైన్సుకు సంబంధించిన గ్రంథములు తర్జుమాలు గాక మూలముగా నుండువని ఉర్దూలో చాలకొద్దిగమాత్రమే గలవు ఇంగ్లీషులో … దుచున్న సైన్సుసంబంధములగు …కములు అన్ని దేశములందున వాడబడుచున్నవి ఉర్దులోనే విశ్వవిద్యాపీఠ విద్యనుగూడ నేర్పవలెననువార… ఇంగ్లీషులో సైన్సు పరిభాషపదములు అన్ని దేశములందును వాడబడుచుండుటచే ఉర్దులోగూడ వాడబడవలెనని ఒప్పుకొనుచున్నారు ఇట్లు సైన్సు విషయములకు సంబంధించినంతవరకైనను ఇంగ్లీషులో విద్యనేర్… …చుట కేలాటి అ… ఉండరాదు జపాను, జర్మనీదేశములలో విశ్వవిద్యాలయ విద్యను రెండుభాషలలో నేర్పుటకు ఏర్పాట్లుచేసియున్నారు హైదరాబాదు … ప్రపంచమందుతలఎత్తుకొనితిరుగ … ప్రముఖముగా నుండి, ప్రపంచముతో సంబంధమును నిల్పుకొనదలచినచో ఈదేశములును, ఇతరయూరపీయదేశములు వాణిజ్యవ్యవహారములలో ఇంగ్లీషునే వాడుచున్నవి గనుక వారిపద్ధతిని అనుసరించవలసి యుండును"

… అధ్యక్షులవారు శాస్త్రవిద్యాసంస్థల విషయమై … మన రాష్ట్రము … ప్రభుత్వముచే … ఉన్నతపాఠశాలల మాధ్యమిక పాఠశాలల సంఖ్యకంటెను శాస్త్రవిద్యాసంస్థల సంఖ్యయే యెక్కువగనుండి ప్రతిజిల్లాలోను ఒకశాస్త్రీయున్నతపాఠశాల తప్పకయుంటుండ మనరాష్ట్రములో కళాశాల ఒకటైనను శాస్త్రనిర్వహణతో నడచునదిలేకపోవుటయటుండ శాస్త్రీ ఉన్నతపాఠశాలలసంఖ్య … చాలతక్కువగానున్నందున వగచిరి ప్రజలు ఈవిషయమున శ్రద్ధ వహించవలసియున్నదనియు ధనవంతులు ఉదారముగా విరాళములొసగవలసియున్నదనియు అంత ధనవంతులు కానివారలుకూడ తమశుభములను పొందవలెనని … విద్యాసంస్థలకు తోడ్పడవలెననియు చెప్పి "ఈవిషయముపై ప్రజలదృష్టిమరలినది గనుక ప్రభుత్వమువారి విధానము శాస్త్రసంస్థలకును ముఖ్యముగనున్నట్లు స్పష్టమైనయెడల, ఇప్పటికంటె ఎక్కువప్రయత్నములను ప్రజలు చేయగలరని నాకుతోచుచున్నది," అనిరి "బొంబాయి రాజధానిలో విద్యాశాఖవారు తమసంస్థలమతీనివేసి విద్యావిషయమున పనిచేయు శాస్త్రీసంస్థలకై ఇప్పటికంటె ఎక్కువద్రవ్యమునువెచ్చించదలచుచున్నారు విద్యాకేంద్రమని తలచబడు పూనావంటి స్థలములో ప్రభుత్వమునిర్వహించు ఉన్నతపాఠశాలగాని, కళాశాలగాని ఒకటైననులేదనిన మీరాశ్చర్యపడగలరు ఎంతకాలమునుండియో పేరుపొందియున్న ఒక ప్రభుత్వపు ఉన్నతపాఠశాలయు కళాశాలయు ఇటీవలనే తీసివేయబడినవి చిన్నదగు మధ్యరాష్ట్రములో ఉండుకళాశాలలలోనుఅయిదుశాస్త్రీవి బరారులోఒకటి అమరావతిలోను ఇంకొకటివార్ధాలోను ఉన్నవి ఈరాష్ట్రములలో శాస్త్రీ సంస్థలు ప్రభుత్వముయొక్క ప్రోత్సాహమువలననే ఇంతవృద్ధిదశలోనున్నవి" కావున మన ప్రభుత్వమువారును ఇదేవిధముగ శాస్త్రీ విద్యాసంస్థలను ప్రోత్సహించదగునని ప్రార్థించి ఇంకను ఇట్లుచెప్పిరి "కొన్నిమండలములలో ఇక్కడి జిల్లాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాస్త్రీసంస్థలు తమకుపోటీయనియెంచి, వాటినిసరిగాసాగకుండ కష్టములను తెచ్చిపెట్టుదురని ఫిర్యాదులువచ్చుచున్నవి ఎక్కడగాని సమర్థులగు ఉపాధ్యాయులుగల శాస్త్రీపాఠశాలలున్నట్లుతెలిసినచో, విద్యాశాఖవారు శాస్త్రీసంస్థకు ముందుతోడ్పడి ప్రభుత్వపాఠశాలకై వినియోగించు ద్రవ్యమునుండిమిగిలించుకొని దానిని ఇతరస్థలములలో వినియోగించుటకై ఉపయోగించవచ్చును" ఈసందర్భమున హైమినాబాదులో ఒకశాస్త్రీపాఠశాలనుగురించి చెప్పిరి ఈపాఠశాలలో పాఠ్యప్రణాళికయు ప్రభుత్వపాఠశాలలలో దానితో సమానమే కాని ప్రభుత్వమువారు దీనిని అంగీకరించక అక్కడవున్నటువంటి తమమాధ్యమిక పాఠశాలనే ఉన్నతపాఠశాలగజేసిరి విద్యార్థులసంఖ్యయు అశాస్త్రీపాఠశాలలో ఎక్కువగానుండ ఇట్లుచేయుటవలన "ప్రజల మనస్సులందును దేశమందునులేనిపోనిఅనుమానములు కలుగవచ్చును"

శాస్త్రీవిద్యకై ప్రభుత్వమువారు చేయువలసియుండుఖర్చు సొంతనిర్వహణలోకంటె చాలతక్కువయని నిరూపించుటకు అధ్యక్షులవారు ఇంతవరకు వెలువడిన విద్యాశాఖ నివేదికలలో కనపడినదానినుండి అంకెలను ఉదహరించిచూపిరి ప్రభుత్వమువారి ఇంగ్లీషు ఉన్నతపాఠశాలలో ఒక్కొక్క బాలునికగు ఖర్చు రూ ౧౨౭-౧౨-౩-లు అదే శాస్త్రీపాఠశాలలో ఒక్కొక్క బాలునికగుఖర్చు ౧౨-౧-౭లు అనగా శాస్త్రీపాఠశాలలో ఒక్కొక్కబాలునికగుఖర్చుకంటె పదిరెట్లెక్కువ ప్రభుత్వపాఠశాలలందు ఖర్చుఅగుచున్నది ఉస్మానియా ఉన్నతపాఠశాలలలో ఒక్కొక్క విద్యార్థికి రూ ౨౪౪-౧౪-౧౧లు ప్రభుత్వసహాయము మాత్రమే పొందు పాఠశాలలలో రూ …౧౩-౬-లు ఇంగ్లీషు ఉన్నతపాఠశాలలలోకంటె ఉస్మానియా ఉన్నతపాఠశాలలలో ఒక్కొక్క విద్యార్థికగుఖర్చు తక్కువగనుండుటకు కారణము ఉస్మానియా పాఠశాలలలోకంటె ఇంగ్లీషుపాఠశాలలలో విద్యార్థులెక్కువగనుండుటయు ఈరెండవ పాఠశాలల శాస్త్రీవిగనుండుటయు కారణము.

శాస్త్రీపాఠశాలల అవసరమును సూచించుట … అధ్యక్షులవారుసిఫార్సు హైదరాబాదునగరములోను, జిల్లాలలో కొన్నిచోట్లను ప్రభుత్వపాఠశాలలలో కొందరువిద్యార్థులకు స్థలము లభించలేదనియు హైదరాబాదునగరములో ఈసంవత్సరము హెచ్.యస్.యల్.సి పరీక్షలో కృతార్థులై కళాశాలలలో చదువుటకరుదైనవారు ౩౫౦ మందియుండగా నైజాంకాలేజలో ౧౦౦ కంటెఎక్కువమంది చేర్చుకొనబడలేదనియు, ఉస్మానియా విశ్వవిద్యాలయములో కూడ అందరికిస్థలము లభించుటలేదనియు, ఇట్టివిద్యార్థుల గతికైనను శాస్త్రీసంస్థలు అవసరమనియుచెప్పిరి

తర్వాత ఈరాష్ట్రములో బళ్లలోచదువదగిన వయస్సుగలవారిలో వేయింటికి ౧౪౯మంది మాత్రమే చదువుచున్నారుగాన, సరియైన ఏర్పాటు… అందరికి … ప్రభుత్వమువారు శాస్త్రీపాఠశాలలను ప్రోత్సహించదగునని, కళాశాలలలో చేరదలచువిద్యార్థుల సంఖ్యను పరిమితము చేయరాదనియు ఇతరరాష్ట్రములలోకంటె మనరాష్ట్రములో కళాశాలవిద్యార్థుల సంఖ్య ఎక్కువగాదనియు చెప్పిరి,

తుదకు స్త్రీవిద్యను ప్రోత్సాహమీయవలెననియు హరిజనుల ఆర్థికస్థితి బాగుపరచవలెననియు, సంస్కృతవిద్యను సైనికవిద్యను ప్రోత్సహించవలెననియు, జాగీర్లలో విద్యాభివృద్ధి విషయమై ప్రభుత్వము బాధ్యత వహించవలెననియు, విశ్వవిద్యాలయ శాసనమొకటి చేయబడవలెననియు సూచించి ముగించిరి

———



కఫము

(ఉపన్యాసము ... హైదరాబాదు ... వైద్యసంఘము ... ఇచ్చిన ఉపన్యాసములోని భాగము యొక్క ముఖ్యసారము.)

ఆకారము

కఫము (శ్లేష్మము) ... [illegible]

కఫ గుణములు

[illegible]

స్థానము

[illegible]

కఫ భేదములు

[illegible]

ప్రకృతి

[illegible]

అగ్ని

[illegible]

వయస్సు

[illegible]

ప్రకోపము

[illegible]

ప్రశమనము

[illegible]

ధాతు సంబంధము

[illegible]

రసములు

[illegible]

ప్రకోప కారణములు

[illegible]

లక్షణములు

[illegible]

సంచారము

[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam's Dominions

Vol. 11. | Thursday 3—12—1936 | No. 57

నేడు మన విద్యాసమస్యలు

కాశీనాధరావు వైద్యగారు, ఎం. ఏ; ఎల్ ఎల్. బి.

నగరసంచికలో (శ్రీయుత ... వాధ రావువైద్యగారి (ప్రజాపక్ష ...) మహా సభాధ్యక్షోపన్యాసము సగో ... గ వద లంబడినది దాని తరువాతభాగములిక్రింద ప్రకటించబడుచున్నది —

భాషాసమస్య

విద్యను ఏభాషలో నేర్పవలెను అనుప్రశ్నకు సమాధానమిచ్చుటకుముందు అధ్యక్షులవారు ఈరాష్ట్రమందు విద్యయొక్క ప్రాచీనచరిత్రను సంక్షిప్తముగ విన్యసించి, ప్రాచీనకాలమున విద్యావిధానము నిట్లువర్ణించిరి

ప్రాథమిక పాఠశాలలలో విద్య బాలుర మాతృభాషలలో నేర్పబడుచుండెడిది విషయము ప్రధానమైనపుడు [భాష ప్రధానము కానపుడు] ఇంగ్లీషుశాఖలో 3 వ తరగతివరకు బాలుర మాతృభాషయే ఉపయోగింపబడుచుండెను ... వ తరగతినుండి ఇంగ్లీషులోనే విద్య నేర్పబడుచుండెడిది, ఈవిధముగ ఇంగ్లీషుభాషలో విద్య నేర్పుపద్ధతి విద్యాబోధకశాస్త్రపవిత్రులకు చాల అసంతృప్తికరముగ తోచెను విద్యను బాలుర మాతృభాషలో నేర్పుట అవసరమని వారలు తలచిరి